# కాంగ్రెస్ వస్తే పథకాలు బందే



కథలాపూర్ మండలం తాండ్ర్యాలలో చల్మెడకు స్వాగతం పలుకుతున్న ప్రజలు

- సంక్షేమ ఫలాలు అందాలంటే బీఆర్ఎస్సే ఉండాలి
- అభివృద్ధి.. సంక్షేమమే మా నినాదం
- 'చల్మెడ'ను ఆశీర్వదించండి
- ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బీ వినోద్‌కుమార్
- కథలాపూర్‌లో బీఆర్ఎస్ కార్యాలయం ప్రారంభోత్సవం
- అభ్యర్థి చల్మెడతో కలిసి పలు గ్రామాల్లో ప్రచారం
- బీఆర్ఎస్‌కు మద్దతుగా యాదవుల ఏకగీవ్ర తీర్మానం



మాట్లాడుతున్న రాష్ట్రప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు వినోద్,
పక్కన బీఆర్ఎస్ అభ్యర్థి లక్ష్మీనరసింహారావు

కథలాపూర్, అక్టోబర్ 28: 'కాంగ్రెస్ దేశాన్ని, రాష్ట్రాన్ని ఏండ్ల కొద్దీ పాలించి చేసిందేమీ లేదు. ఇప్పుడు స్వరాష్ట్రం లో బీఆర్ఎస్ అమలు చేస్తున్న పథకాలు చూస్తే కండ్లుమండించుకుంటున్నది. మొన్నటికి మొన్న రైతు బంధు ఇవ్వద్దంటూ ఫిర్యాదు చేశారు. ఇంకా రైతుబంధు పేరిట అనవసరంగా బీఆర్ఎస్ ఖర్చు చేస్తుందని ఆ పార్టీ నేత ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మాట్లాడడం దారుణం. కాంగ్రెస్‌ను నమ్మిత మోసపోతం. పథకాలుండవు. ఈ అభివృద్ధి, సంక్షేమం ఇలాగే కొనసాగాలంటే బీఆర్ఎస్‌ను మరోసారి గెలిపించాలి' అని రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బీ వినోద్‌కుమార్ ఉద్ఘాటించారు. శనివారం కథలాపూర్ మండల కేంద్రంలో బీఆర్ఎస్ కార్యాలయాన్ని వేములవాడ నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి చల్మెడ లక్ష్మీనర్సింహారావుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కథలాపూర్ మండలకేంద్రానికి చెందిన యాదవ సంఘం సభ్యులు బీఆర్ఎస్ అండగా ఉంటామని ఏకగ్రీవ తీర్మానం చేశారు. అలాగే పలువురు యువకులు బీఆర్ఎస్‌లో చేరారు.

అనంతరం విలేకరులతో వినోద్‌కుమార్ మాట్లాడారు. అలాగే తాం డ్ర్యాల, అంబారిపేట, తుర్తి, ఇప్పపెల్లి, పోతారం, కలికోట గ్రామాల్లో బీఆర్ఎస్ అభ్యర్థి చల్మెడ లక్ష్మీనర్సింహారావుతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయాచోట్ల వినోద్ కుమార్ మాట్లాడారు. 'వేములవాడ నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేయాలనే ఆశయంతోనే చల్మెడ మీ ముందుకు వచ్చారు. ఒక్కసారి అవకాశం ఇవ్వండి. కారు గుర్తుకు ఓటేసి అసెంబ్లీకి పంపించండి' అని ప్రజలకు పిలుపునిచ్చారు. పదేండ్లుగా బీఆర్ఎస్ ప్రభుత్వం అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేసి, రాష్ట్రాన్ని దేశానికే ఆదర్శంగా నిలిపిందన్నారు. రాష్ట్రం సంపూర్ణంగా అభివృద్ధి చెందాలంటే కారు గుర్తుకు ఓటు వేసి చల్మెడను భారీ మెజార్టీతో గెలిపించాలని, అప్పుడే మూడో సారి కేసీఆర్ ముఖ్యమంత్రి అవుతారని, రాష్ట్ర బాగుంటుందని, ప్రజలు ఆలోచన చేసి ఓటు వేయాలని కోరారు. గ్రామాల్లోని యువత ఇంజినీరింగ్, ఉన్నత చదువులు చదివి బీఆర్ఎస్‌కు మద్దతుగా గ్రామాల్లో ప్రచారం చేస్తుండడం సంతోషంగా ఉందన్నారు. రాష్ట్రం వచ్చాక గ్రామాల్లో గ్రామ, మండల, జిల్లా స్థాయిలో అనేక మంది ఉద్యోగాలు సాధించారని, త్వరలోని మరిన్ని ఉద్యోగాలు భర్తీ చేస్తామన్నారు. గ్రామాల్లోని మహిళా సంఘాలకు అనేక రకాల రుణాలు అందించి పేదరిక నిర్మూలనకు కృషి చేస్తున్నామని, ప్రస్తుతం మహిళ సంఘాల సహకారంతో గ్రామాల్లో అప్పుల బాధలు తప్పాయన్నారు. వ్యాపారులు, పరిశ్రమలకు అనేక రుణాలు అందించి అన్ని రంగాల్లో ప్రోత్సహిస్తున్నామన్నారు. ఇనాళ్లూ కష్టపడి సాధించుకున్న తెలంగాణ మరింత అభివృద్ధి చెంది అందరూ అభివృద్ధి వైపు ప్రయాణించే రోజులు దగ్గరలోనే ఉన్నాయని, వచ్చే ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ కారు గుర్తుకు ఓటేసి సీఎం కేసీఆర్‌ను మూడో సారి ముఖ్యమంత్రిని చేయాలని, అప్పుడే మన లక్ష్యం నెరవేరుతుందన్నారు. కథలాపూర్‌లో మండల కోఆప్షన్ సభ్యుడు ఎండీ రఫీ తండ్రి రషీద్ ఇటీవలే అనారోగ్యంతో మృతిచెందగా వారి కుటుంబసభ్యులను పరామర్శించారు.

### మూడేండ్లలోనే సమస్యలన్నీ పరిష్కరిస్తా: చల్మెడ

అందరూ ఆశీర్వదించి గెలిపిస్తే మూడేళ్లలోపు మండలంలోని సమస్యలన్నింటినీ పరిష్కరిస్తానని చల్మెడ లక్ష్మీనర్సింహారావు హామీ ఇచ్చారు. ప్రచారంలో భాగంగా మాట్లాడారు. కొట్లాడి సాధించుకున్న తెలంగాణలో సీఎం కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రం ఎంతో అభివృద్ధి చెందిందని, రాష్ట్రం మరింత అభివృద్ధి చెంది మన బతుకులు మారాలంటే మళ్లీ ఒక సారి సీఎం కేసీఆర్‌ను ముఖ్యమంత్రిని చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. గ్రామాల్లో కాంగ్రెస్ నాయకులు మాయ మాటలు చెబుతున్నారని, మూడు గంటల కరెంట్ ఇచ్చే కాంగ్రెస్ కావాలా..? 24గంటల కరెంట్ ఇచ్చే బీఆర్ఎస్ ప్రభుత్వం కావాలా..? ప్రజలు ఆలోచన చేయాలని కోరారు. రైతుబంధు పథకాన్ని ఆపాలని కుట్ర చేస్తున్నారని, ఇది రైతుల పొట్ట కొట్టే విధానమని జాగ్రత్తగా ఉండాలని కోరారు. రైతుబంధు, రైతుభీమా, ఆసరా పింఛన్లు ప్రభుత్వ పథకాలు మరింత అభివృద్ధి చెందాలంటే మరో సారి బీఆర్ఎస్‌కు అవకాశం ఇవ్వాలన్నారు. ఇక్కడ మార్క్‌ఫెడ్ మాజీ చైర్మన్ లోక బాపురెడ్డి, ఎంపీపీ జవ్వాజి రేవతి, జడ్పీటీసీ నాగం భూమయ్య, జడ్పీ ఉపాధ్యక్షుడు వొద్దినేని హరిచరణ్‌రావు, వైస్ ఎంపీపీ గండ్ర కిరణ్‌రావు, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గడీల గంగప్రసాద్, సర్పంచుల ఫోరం మండలాధ్యక్షుడు ఎం.జీ రెడ్డి, ఎంపీటీసీల ఫోరం మండలాధ్యక్షుడు బొడ్డు బాలు, నాయకులు గడ్డం భూమారెడ్డి, మామిడిపెల్లి రవి, ఏజీబీ మహేందర్, చీటి విద్యాసాగర్‌రావు, దర్మపురి జలేందర్, కోలి వసంత, దరావత్ సరోజ, గంగం దేవేంద్ర, సబ్బని గంగు, రజిత, స్వప్న, విజయక్క, తదితరులు ఉన్నారు.



బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావుకు బోనాలతో స్వాగతం పలుకుతున్న మహిళ లు



ఓటు అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావు



▲ న్యాయవాదులతో మాట్లాడుతున్న రాష్ట్ర మంత్రి కేటీఆర్

## రామన్నకు న్యాయవాదుల మద్దతు

- మంత్రి కేటీఆర్ సమక్షంలో గూలాబీ గూటికి..
- గెలుపు కోసం కృషి చేస్తామమన్న లాయర్లు

సిరిసిల్ల రూరల్, అక్టోబర్ 28: యువ సారథి రామన్నకు అన్నివర్గాల నుంచి రోజురోజుకూ మద్దతు పెరుగుతున్నది. ఈ మేరకు జిల్లాకు చెందిన న్యాయవాదులు అమాత్యుడికి మద్దతు ప్రకటించారు. శనివారం హైదరాబాద్‌లోని ప్రగతిభవన్‌లో మంత్రి కేటీఆర్‌ను సీనియర్ న్యాయవాది తంగళ్లపల్లి వెంకట్ ఆధ్వర్యంలో న్యాయవాదులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా న్యాయవాదులతో సమావేశమైన మంత్రి కేటీఆర్, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మరోసారి అధికారంలోకి రాగానే, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని వారికి హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా వారికి మంత్రి కేటీఆర్ గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. బీఆర్ఎస్ గెలుపునకు కృషి చేస్తామని న్యాయవాదులు స్పష్టం చేశారు. ఇక్కడ నాఫ్స్‌కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చీటి నర్సింగరావు, జిల్లా సర్పంచుల ఫోరం అధ్యక్షుడు మాట్ల మధు, న్యాయవాదులు కడగండ్ల తిరుపతి, వాతపు మౌళి, కర్రోళ్ల శంకర్, బిగుళ్ల బాబు, బర్ల శ్రీనివాస్, మాసం సుమన్, అన్సర్‌అలీ, కంసాని రాజేశ్, కంసాని రాజేశ్, అక్కనపల్లి అజయ్ ప్రశాంత్, లక్ష్మణ్, వెంకట్, తిరుపతి, శేఖర్, తదితరులు ఉన్నారు.

## బీఆర్ఎస్‌లోకి గొల్లపల్లి ఉపసర్పంచ్

- మంత్రి కేటీఆర్ సమక్షంలో చేరిక
- కండువా కప్పి ఆహ్వానించిన అమాత్యుడు రామన్న



మంత్రి కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరుతున్న దేవయ్య, నాయకులు

ఎల్లారెడ్డిపేట, అక్టోబర్ 28: ఏఎంసీ చైర్మన్ ఎలుసాని మోహన్ ఆధ్వర్యంలో పలువురు యాదవ సంఘం నాయకులు శనివారం హైదరాబాద్‌లో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ గొల్లపల్లి ఉపసర్పంచ్ పెంజర్ల దేవయ్యకు గులాబీ కండువా కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించారు. ఇక్కడ మీరాల భాస్కర్‌యాదవ్, మందాటి దేవేందర్‌యాదవ్, చిర్రం నాగరాజుయాదవ్ తదితరులు ఉన్నారు.

## ఒక అవకాశం ఇవ్వండి

- వేములవాడ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావు
- పెరుక, ముదిరాజ్ మున్నూరుకాపు సంఘం సభ్యులతో సమావేశం



కులసంఘాల నాయకులతో మాట్లాడుతున్న బీఆర్ఎస్ అభ్యర్థి చల్మెడ

చందుర్తి, అక్టోబర్ 28: సేవ చేయాలనే దృక్పథంతో మీ ముందుకు వస్తున్నానని.. తనకు ఒక అవకాశం ఇవ్వాలని వేములవాడ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావు కోరారు. శనివారం ఆయన మండల కేంద్రంలో పర్యటించారు. పెరుక, మున్నూరుకాపు, ముదిరా జ్ సంఘం సభ్యులతో పలు విషయాలపై చర్చించారు. రాబోయే అసెం బ్లీ ఎన్నికల్లో సేవచేసే దృ క్పథంతో మీ ముందుకు వస్తున్న తనకు ఒక అవకాశం ఇవ్వాలని కోరారు. గెలిచిన వెంటనే కుల సంఘాల భవన నిర్మాణాలు, పెండింగ్ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీఇచ్చారు. ఇక్కడ బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మ్యాకల ఎల్ల య్య, కేడీసీసీబీ డైరెక్టర్ జలగం కిషన్‌రావు, ఏఎం సీ చైర్మన్ ఏనుగుల శ్రీనివాస్, సెస్ డైరెక్టర్ పొన్నా ల శ్రీనివాసరావు, పీఏసీఎస్ చైర్మన్ తిప్పని శ్రీనివాస్, ఏఎంసీ మాజీ చైర్మన్ దప్పుల అశోక్, నేతలు రమేశ్, మల్లయ్య, కమలాకర్ ఉన్నారు.